Digital, tmedia.net.in

# టీ-మీడియా

నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
11వ వార్షికోత్సవం
2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

సోమవారం 14/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ







# నియమాలు లేని ప్రపంచం ట్రాఫిక్ లైట్స్ లేని కూడలి



## ⏭ బ్రిక్స్ సదస్సులో జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు

**టి మీడియా, సెప్టెంబర్ 13,ఢిల్లీ బ్యూరో:**

నిబంధనలు లేని ప్రపంచం ట్రాఫిక్ లైట్స్? లేని కూడలి లాంటిదని, అక్కడ గందరగోళం, అశాంతి మాత్రమే మిగులుతాయని చైనా అధ్యక్షుడు షీ జిన్?పింగ్ వ్యాఖ్యానించారు. న్యాయం, సమానత్వం అనేవి ప్రపంచ దేశాల ఆకాంక్షలని అన్నారు. అందుకే అంతర్జాతీయ నియమ, నిబంధనలను ప్రపంచంలోని అన్ని దేశాలు కలిసికట్టుగా రాయాలే తప్ప, కొన్ని దేశాలే నిర్ణయించకూడదని స్పష్టం చేశారు. బలవంతుడిదే రాజ్యం అనే పాతకాలపు ఆలోచన విధానానికి కాలం చెల్లింపోయిందని, దానిని ఎప్పుడో వదిలిపెట్టేసి ఉండాల్సిందని అన్నారు. భారత్?లో జరుగుతున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రెండో సెషన్?లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.వ్యాపారం, ఉత్పాదకత, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడం కోసం జిన్?పింగ్? '5 అంశాల ప్రతిపాదన' చేశారు. బ్రిక్స్? కూటమి తన సరఫరా గొలుసులను (సప్లై చెయిన్స్?) రక్షించుకోవడానికి, ఒక పెద్ద సమీకృత మార్కెట్?ను పెంపొందించుకోవాలని అన్నారు. ఇందుకోసం వర్ధమాన మార్కెట్లను, గ్లోబల్? సౌత్? (అభివృద్ధిచెందుతున్న) దేశాలతో ఉన్న సన్నిహిత సంబంధాలను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. బ్రిక్స్? శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో జిన్?పింగ్? మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "గ్లోబల్ సౌత్? దేశాల ఐక్యత ద్వారా ఒక కొత్త శక్తివంతమైన అధ్యాయాన్ని లిఖించేందుకు బ్రిక్స్? నేతలు అందరూ కృషి చేయాలి. బలవంతుడిదే రాజ్యం అనే పాతకాలపు ఆలోచన విధానానికి కాలం చెల్లిపోయింది. అందుకే అంతర్జాతీయ వ్యవహారాల్లో చట్టబద్ధమైన పాలనను కాపాడడానికి గ్లోబల్ సౌత్ దేశాలన్నీ ఉమ్మడిగా పోరాడాలి. సార్వభౌమ సమానత్వం, ఇతర దేశాల అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకపోవడం, వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం లాంటి అంతర్జాతీయ ప్రాథమిక నిబంధనలను కాపాడాలి. అంతర్జాతీయ చట్టాలు ప్రపంచంలోని అందరికీ సమానంగా వర్తించేలా చూడాలి" అని జిన్?పింగ్ అన్నారు.

**పాశ్చాత్య దేశాలు ద్వంద్వ ప్రమాణాలు వీడాలి!**

పాశ్చాత్య దేశాలను లక్ష్యంగా చేసుకొని, అంతర్జాతీయ చట్టాల అమలులో ద్వంద్వ ప్రమాణాల(డబుల్ స్టాండర్డ్స్?)ను వీడాల్సిన అవసరం ఉందని షీ జిన్?పింగ్? తేల్చిచెప్పారు. "దేశాల పరిమాణం, బలం లేదా సంపదతో సంబంధం లేకుండా, ప్రపంచ దేశాలన్నీ అంతర్జాతీయ సమాజంలో సమానమైన సభ్యులే"నని ఆయన వ్యాఖ్యానించారు. "గ్లోబల్ సౌత్ దేశాలు బహుళ పక్షవాదం అనే జెండాను ఎత్తుకోవాలి. ఐక్యరాజ్యసమితి అధికారాన్ని, పాత్రను సమర్థించాలి. అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు చేపట్టి, వాటి సామర్థ్యాన్ని పెంచాలి. అన్నింటి కంటే ముఖ్యంగా అంతర్జాతీయ వ్యవహారాల్లో (మిగతా 2లో)

# పగ్గాలు చైనాకు- ఫలితాలు చూపించాల్సిందే



## ⏭ బ్రిక్స్ ముగింపు సమావేశంలో ప్రధాని మోదీ

**టి మీడియా, సెప్టెంబర్ 13,ఢిల్లీ బ్యూరో :**

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రెండో రోజు ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు తీసుకున్న నిర్ణయాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కనిపించే ఫలితాలుగా మారాలని స్పష్టం చేశారు. దిల్లీలో ఆమోదించిన డిక్లరేషన్, బ్రిక్స్ దేశాల ఉమ్మడి లక్ష్యాలకు స్పష్టమైన దిశ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు (మిగతా 2లో)

# రేవంతన్న మాస్ లీడర్



(మిగతా 2లో)

## పగ్గాలు చైనాకు– ఫలితాలు చూపించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఆదివారం మధ్యాహ్నం మోదీ మరోసారి మాట్లాడారు. రెండు రోజుల పాటు జరిగిన చర్చలు బ్రిక్స్‌పై తమ నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు. బ్రిక్స్ కేవలం కొన్ని దేశాలు కలిసి పనిచేసే వేదిక మాత్రమే కాదని, ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు వెతికే వ్యవస్థగా మారుతోందని పేర్కొన్నారు.

ఫలితాలు కనిపించాలి!

బ్రిక్స్ సదస్సులో తీసుకున్న నిర్ణయాలను ఇకపై కాలపరిమితితో అమలు చేయాల్సిన అవసరం ఉందని మోదీ స్పష్టం చేశారు. నిర్ణయాలు, ప్రకటనలు కేవలం ఫైళ్లలో ఉండిపోకూడదని, ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా వాటిని అమలు చేయాలని అన్నారు. చివరి స్థాయిలోనూ ఫలితాలు కనిపించేలా కలిసి పనిచేయాలని బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచం ఇప్పుడు బ్రిక్స్ నుంచి కేవలం ఆలోచనలు, హామీలను మాత్రమే ఆశించడం లేదని అన్నారు. స్పష్టమైన ఫలితాలను కోరుకుంటోందని, బ్రిక్స్ మూడో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న సమయంలో ఈ అంచనాలను అందుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

కీలక ఖనిజాలు, సరఫరా వ్యవస్థల విషయంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారం మరింత పెరగాల్సిన అవసరం ఉందని మోదీ చెప్పారు. బ్రిక్స్ లాజిస్టిక్స్ సప్లై చైన్ కోఆపరేషన్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా సరఫరా వ్యవస్థలను మరింత నమ్మకంగా, బలంగా మార్చుకోవచ్చని తెలిపారు. కీలక ఖనిజాలు ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమైనవిగా మారుతున్నాయని అన్నారు. ఇంధన భద్రతతో పాటు తక్కువ కాలుష్యంతో కూడిన సాంకేతికతల అభివృద్ధిలో వీటి పాత్ర కీలకమని చెప్పారు. వనరులు ఉన్న దేశాల హక్కులను గౌరవిస్తూ సరఫరా వ్యవస్థలను నమ్మకంగా, వైవిధ్యంగా, స్థిరంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

టెక్నాలజీ విషయంలో అందరికీ అవకాశం!

టెక్నాలజీ, కీలక ఖనిజాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం బ్రిక్స్ దేశాల ఉమ్మడి అభివృద్ధికి అడ్డంకిగా మారే అవకాశం ఉందని మోదీ హెచ్చరించారు. సాంకేతికతను అందిపుచ్చుకునే విషయంలో అందరికీ సమాన అవకాశాలు ఉండాలని అన్నారు. ఇదే సమయంలో కొత్త ఆవిష్కరణలకు బ్రిక్స్ ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బ్రిక్స్ ఇంక్యుబేటర్ నెట్‌వర్క్ ద్వారా స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్లను అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. కొత్త ఆలోచనలు, పెద్ద స్థాయిలో అమలు చేయగల పరిష్కారాలను ప్రోత్సహించేందుకు బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్‌ను ప్రతిపాదించినట్లు వెల్లడించారు.

వ్యవసాయ రంగంలోనూ టెక్నాలజీని మరింత సమర్థంగా ఉపయోగించుకునేలా బ్రిక్స్ నెట్‌వర్క్ ఆన్ డిజిటల్ అగ్రికల్చర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మోదీ తెలిపారు. కృత్రిమ మేధ, భౌగోళిక సాంకేతికత, డిజిటల్ మౌలిక వసతులను రైతుల అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవడమే దీని లక్ష్యమన్నారు. గ్లోబల్ సౌత్ దేశాల్లో బ్రిక్స్‌పై నమ్మకం పెరుగుతోందని మోదీ చెప్పారు. ఆయా దేశాల గొంతుకను వినడం, వారి అనుభవాలను గౌరవించడం, వారికోసం మాత్రమే కాకుండా వారితో కలిసి పరిష్కారాలను రూపొందించడం వల్లే ఈ నమ్మకం పెరిగిందన్నారు.

బ్రిక్స్ బలం వైవిధ్యంలోనే!

వేర్వేరు దేశాలు, వేర్వేరు పరిస్థితులు ఉన్నప్పటికీ సహకారంతో ముందుకు సాగడమే బ్రిక్స్ ప్రత్యేకత అని ప్రధాని అన్నారు. వైవిధ్యమే తమ బలం అని పేర్కొన్నారు. ఈ సహకారం మానవాళికి ఉపయోగపడేలా ఉండాలని ఆకాంక్షించారు. సదస్సులో పాల్గొన్న దేశాల నేతలు, ప్రతినిధులకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. వారి సూచనలు, ఆలోచనలు బ్రిక్స్ సహకారానికి మరింత బలం చేకూర్చాయని అన్నారు. తదుపరి బ్రిక్స్ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్న చైనాకు శుభాకాంక్షలు తెలిపారు. న్యూఢిల్లీ సదస్సును విజయవంతం చేసిన అన్ని దేశాల బృందాలను అభినందించారు. ఢిల్లీ డిక్లరేషన్‌తో బ్రిక్స్ మరింత విస్తృతంగా, బలమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని మోదీ స్పష్టం చేశారు.

# రేవంతన్న మాస్ లీడర్

- మంత్రి పోయిందని ఇంట్లో కూర్చోను
- కొండా సురేఖ

**టి మీడియా, సెప్టెంబర్ 13,హనుమకొండ:** మంత్రివర్గం నుంచి బర్తరఫ్ తర్వాత, వరంగల్?లో తొలిసారి కొండా సురేఖ, కొండా మురళి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్?రెడ్డి లాంటి మాస్ లీడర్ కాంగ్రెస్‌కు అవసరమని చెప్పిన మట్నదటి వ్యక్తిని తానేనని కొండా సురేఖ తెలిపారు. రేవంత్‌రెడ్డి రైతుల కోసం పాదయాత్ర చేశారని, అదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, తనకు మంత్రి పదవి వచ్చిందన్నారు. ఎలాంటి తప్పులు చేయకుండా మంత్రి బాధ్యతలు నిర్వర్తించానన్నారు.

అల్లర్లు చేద్దామంటే వద్దన్నాను

మంత్రి పదవి నుంచి తొలగించినందుకు బాధ లేదని, కానీ అకారణంగా పదవి నుంచి తొలగించారని బాధ ఉందని కొండా సురేఖ అన్నారు. మంత్రి పదవి నుంచి తొలగించిన అనంతరం అల్లర్లు చేయాలని కొందరు ఫోన్? చేశారని కొండా సురేఖ వెల్లడించారు. కానీ తాను వారిని వారించానని వివరించారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కార్యకర్తలకు చెప్పానని, అండగా ఉన్నందుకు వారికి ధన్యవాదాలని చెప్పారు.

మళ్లీ మంత్రినవుతా

పదవులు ఇవాళ ఉంటాయి, రేపు పోతాయన్న సురేఖ, ప్రజల్లో చిరస్థాయిగా ఉండటమే తమ లక్ష్యమన్నారు. ప్రస్తుతం అవకాశవాద రాజకీయాలు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోబోమని, ప్రజల్లోనే ఉంటామని, మున్సిపల్ ఎన్నికల్లో అన్నీ సీట్లు గెలుస్తామని సురేఖ స్పష్టం చేశారు. ఎవరు ఎంత ప్రయత్నం చేసినా వరంగల్? ఈస్ట్? నుంచి తనకే టికెట్? వస్తుందని కొండా సురేఖ ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ ప్రభుత్వంలోకి వస్తామని, తాను మరోసారి మంత్రి పదవి చేపడతానన్నారు.

'రేవంతన్న లాంటి మాస్ లీడర్ కాంగ్రెస్‌కు అవసరమని చెప్పిన మట్నదటి వ్యక్తిని నేను. అదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, నాకు మంత్రి పదవి వచ్చింది. ఎలాంటి తప్పులు చేయకుండా మంత్రి బాధ్యతలు నిర్వర్తించాను. పదవి నుంచి తొలగించినందుకు బాధ లేదు, కానీ అకారణంగా పదవి నుంచి తొలగించారనే బాధ ఉంది' – కొండా సురేఖ, మాజీ మంత్రితాము నమ్మిన రాజశేఖర్‌రెడ్డి కోసం గతంలో మంత్రి పదవికి రాజీనామా చేశానని గుర్తు చేశారు. గతంలో కొంతమంది తమకు టికెట్ రాకుండా చేశారని, అప్పుడు కాంగ్రెస్‌లో టికెట్ రాకపోతే, కేసీఆర్ పిలిచి వరంగల్ ఈస్ట్ టికెట్ ఇచ్చారని తెలిపారు. అప్పట్లో కేసీఆర్? తమకు అవకాశం ఇచ్చినందుకు నాడు మంత్రిగా ఉన్న వ్యక్తిని ఓడించామన్నారు. నాడు వరంగల్ ఈస్ట్‌లో తాము గెలిచినందునే ప్రజలు ప్రశాంత జీవితం గడిపారని, కొండా మురళి ఉన్నారనే ధైర్యంతో వరంగల్ ఈస్ట్ ప్రజలు ఉండేవారన్నారు. అక్కడ నుంచి పరకాల వస్తే ప్రజలు ఆదరించారన్నారు.

పదవి పోతే పోనీ అని సారీ చెప్పలేదు

అంతకు ముందు మాట్లాడిన కొండా మురళి తాము కాంగ్రెస్?లోనే కొనసాగుతామన్నారు. ఇటీవల ఘటనపై సురేఖను సారీ చెప్పమన్నారని, పదవి ఉంటే ఉండనీ, పోతే పోనీ అని సారీ చెప్పలేదన్నారు. కృతజ్ఞత తమ రక్తంలో, కుటుంబంలో ఉందన్నారు. రాహుల్?గాంధీని ప్రధాని మంత్రిని చేయడమే తమ లక్ష్యమన్నారు.

## నియమాలు లేని ప్రపంచం ట్రాఫిక్ లైట్స్ లేని కూడలి

(మొదటి పేజీ తరువాయి)

అన్ని దేశాల సమాన భాగస్వామ్యాన్ని నిర్ధరించాలి. ఇందుకోసం అభివృద్ధి చెందుతున్న దేశాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించేలా అంతర్జాతీయ ఆర్థిక నిర్మాణంలో సంస్కరణలు తీసుకురావాలి" అని జిన్?పింగ్? పిలుపునిచ్చారు.

జిన్?పింగ్ ప్రతిపాదించిన 5 అంశాలు ఇవే!

"బిక్స్ దేశాల ఉమ్మడి ప్రయోజనం కోసం 'బ్రిక్స్?–ఏఐ ఓపెన్? సోర్స్? కమ్యూనిటీ'ని స్థాపించడంలో చైనా ముందుంటుంది. ప్రత్యేక ఏఐ సెమినార్లు, శిక్షణా కోర్సులను నిర్వహించి, ఒక ఓపెన్ ఏఐ ఎకోసిస్టమ్?ను నిర్మిస్తాం" అని జిన్?పింగ్ అన్నారు. అలాగే వ్యాపారం, పెట్టుబడుల సరళీకరణ కోసం 'బ్రిక్స్? ప్రత్యేక ఆర్థిక మండలి భాగస్వామ్యం' (బ్రిక్స్ స్పెషల్ ఎకనామిక్? జోన్ పార్ట్?నర్?షిప్?)ను జిన్?పింగ్ ప్రతిపాదించారు.

దీని ద్వారా సభ్యదేశాలు ఇంటెలిజెంట్ పోర్టల్?ను ఏర్పాటు చేసుకొని, విధానాలను సమన్వయం చేసుకుంటూ, అభివృద్ధిని కొత్తపుంతలు తొక్కించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

## నిర్వాసితుల సమస్యలు పార్లమెంటులో ప్రస్తావిస్తా

- ఎంపీ గుమ్మ తనూజారాణి



**టీ.మీడియా,సెప్టెంబర్13 ,చింతూరు:** డివిజన్లోని నాలుగు మండలాల్లో పోలవరం నిర్వాసితులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, రాబోయే శీతాకాలం సమావేశాల్లో వాటిని పార్లమెంటులో ప్రస్తావించి నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తానని అరకు ఎంపీ గుమ్మ తనూజారాణి భరోసానిచ్చారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ నాగులపల్లి ధనలక్ష్మితో కలసి ఆమె చింతూరు మండలం కుమ్మూరులో పోలవరం నిర్వాసితుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే రెండ్రోజుల పాటు ఎటపాక, కూనవరం, వీఆర్ పురం చింతూరు మండలాల్లో పర్యటించినట్లు తెలిపారు. భూములు, గృహాలు, ఆర్అండ్ఆర్. పరిహారం విషయంలో నిర్వాసితులకు తగిన రీతిలో న్యాయం జరగలేదని ఆమె పేర్కొన్నారు. కాంటూరు లెక్కల మాటున కూటమి ప్రభుత్వం ముంపు గ్రామాలను పట్టించు కోవడంలేదని, దీంతో వరదల సమయంలో గిరిజనులు అనేక కష్టాలు పడుతున్నారని ఆమె విమర్శించారు. 45.75 కాంటూరులో వున్న ఎన్నో గ్రామాలు చిన్నపాటి వరదలకే ముంపుకు గురవుతున్నాయని, వాటిని 41.25 కాంటూరులో కలపాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నా కూటమి ప్రభుత్వంలో చలనంలేదని ఆమె విమర్శించారు. 18 ఏళ్ల నిండిన చాలామందిని పరిహారం జాబితాలో చేర్చలేదని దీనివలన అనేకమంది యువతకు అన్యాయం జరుగుతుందని ఎంపీ పేర్కొన్నారు. కటాఫ్ తేదీతో సంబంధంలేకుండా గ్రామాలు ఖాళీచేసే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఆర్ఎండ్ఆర్ పరిహారం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేసారు. నిర్వాసితుల సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడంతో పాటు సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె హామీనిచ్చారు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ 2022లో వచ్చిన వరదలకు ఈ ప్రాంత వాసులు పడిన కష్టాలను కళ్లారా చూసిన వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రాధాన్యతా క్రమంలో 32 గ్రామాలను ముంపులో చేర్చడం జరిగిందని. ప్రస్తుతం వారందరికీ పరిహారం అందుతుంటే కూటమి నాయకులు దానిని తమ గొప్పగా చెప్పుకుంటున్నారని విమర్శిచారు. కేంద్రంలో వేరేపార్టీ అధికారంలో వున్నా వైఎస్ జగన్ తన ప్రభావంతో 32 గ్రామాలను ముంపులో చేర్చడం జరిగిందని, ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమే అధికారంలోనే వున్న గడిచిన రెండున్నరేళ్లలో ఒక్క గ్రామాన్ని కూడా ముంపులో చేర్చలేకపోయారని ఆమె ఎద్దేవా చేసారు. నిర్వాసితులు కోరుకున్నచోట పునరావాసం కల్పించకుండా, అర్హులకు పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ఆమె విమర్శించారు. కొందరు పోలవరం అధికారులు పరిహారం విషయంలో అర్హులకు అన్యాయం చేస్తూ అనర్హులకు పరిహారం ఇస్తున్నట్లు తెలిసిందని, మా పార్టీ అధికారంలోకి వచ్చాక అలాంటి అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని ధనలక్ష్మి హెచ్చరించారు. కూటమి నాయకుల కల్లబొల్లి మాటలను వైఎస్సార్సీపీ శ్రేణులు ఎవరూ నమ్మవద్దని, గడచిన రెండున్నరేళ్ల కాలంలో వారు ప్రజలకు చేసిందేమీ లేదని ఆమె విమర్శించారు. విలువిద్యలో బంగారు పతకం సాధించిన స్థానిక కుమ్మూరు యువకుడు అణిగి దుర్గయ్యకు అర్హత వున్నా డీఎస్సీలో టీచర్ పోస్టు రాలేదని, ఆసర్హులకు మాత్రం కూటమి ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాలో వుద్యోగాలు కట్టబెట్టిందని ఆమె ఆరోపించారు. అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన పోలవరం నిర్వాసితుల సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిచ్చుడి మురళి. ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, లో ఆప్షన్ మెంబర్ ఎండీ జిక్రియా, పార్టీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, నాయకులు కోట్ల కృష్ణ, కురసం నాగేశ్వరరావు, రాంప్రసాద్, మురళి. మాజీ సర్పంచ్లు ముచ్చిక నాగార్జున, కారం కన్నారావు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**టీ మీడియా, సెప్టెంబర్ 13 ,పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణానికి చెందిన కె మహేశ్ 2 నెలల కిందట కారు ఆక్సిడెంట్ లో ప్రాణాలు కోల్పోయాడనీ తమ 10 వ తరగతి స్నేహితులు మహేశ్ మరణం తీరని లోటని అన్నారు వారు తన స్నేహితుడి కుటుంబానికి అండగా తమ వంతు సహాయంగా మహేశ్ భార్యకు 3 లక్షల విలువ గల ఫిక్సుడు డిపాజిట్ బాండ్ 10 000 వేల రూపాయల కిరాణిశీ (నిత్యావసర సరుకులు)అందించారు భర్త స్నేహితుల సహాయానికి కంట తడి పెట్టిన మహేష్ బార్య.

## బీమాతో కుటుంబానికి భరోసా




**టీ మీడియా సెప్టెంబర్ 13 కూసుమంచి :** కుటుంబానికి ఆపద సమయంలో జీవిత బీమా ఆర్థిక భరోసాగా నిలుస్తుందని కోక్య తండా గ్రామపంచాయతీ సర్పంచ్ హలవత్ వీరయ్య పేర్కొన్నారు. కూసుమించు మండలం కోక్య తండా లో ఇటీవల మృతి చెందిన ఎర్ర నాగుల వీరన్న కుటుంబానికి 6. 60 లక్షల రూపాయల డెత్ క్లెమ్ చెక్కును సర్పంచ్ వీరయ్య, మాజీ సర్పంచ్ తేజ వద్దు మోహన్, లోక్యతండ మాజీ ఎంపీటీసీ సభ్యులు జర్పుల బాలాజీ నాయక్ చేతుల మీదుగా నామిని ఎర్ర నాగుల నందిని కి అందజేశారు మృతుడు వీరన్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో పి ఏ బి ప్లాన్ కింద 63,060 రూపాయల ప్రీమియం చెల్లించి పాలసీ పొందినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. పాలసీదారు మృతి చెందడంతో నిబంధనల ప్రకారం డెత్ క్లెమ్ మొత్తం కుటుంబ సభ్యులకు మొత్తం 6,60,000 మంజూర అయిందని, ఈ చెక్కును నామిని ఎర్ర నాగుల నందిని కి అందజేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ సురేష్, సంస్థ ప్రతినిధులు రాజబోయిన భరత్ కుమార్, గంగుల సతీష్,గ్రామస్థులు పాల్గొన్నారు.

## సెంట్ మేరీస్‌లో స్త్రీల మైత్రి పండుగ

**టి మీడియా, సెప్టెంబర్ 13,తిరుమలాయపాలెం:** తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలోని సి.ఎస్.ఐ. సెంట్ మేరీస్దేవాలయంలో ఆదివారం స్త్రీల మైత్రి పండుగను ఘనంగా నిర్వహించారు. బీరోలు పాస్ట్రేట్ చైర్మన్ బీమా పాల్, పాస్టర్ వరస అర్జున్ ఆధ్వర్యంలో జరిగిన ప్రార్థనా కూడికలో ఇవాంజెలిస్ట్ శృతి వాక్యోపదేశం చేశారు. సమాజంలో స్త్రీల పాత్ర కీలకమని, యేసుక్రీస్తు స్త్రీలను గౌరవించి ప్రోత్సహించారని ఆమె తెలిపారు.మంచి కుటుంబం, సమాజ నిర్మాణానికి క్రీస్తు బోధనలు పాటించాలని, మహిళలు పరిశుద్ధమైన జీవితం గడుపుతూ కుటుంబాలకు దివిటీలుగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో స్త్రీల మైత్రి ప్రతినిధులు, పాస్టర్లు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని పరిరక్షించడం బాధ్యత



### ⏭ డీఎఫ్ఓ రవీంద్రనాథ్ రెడ్డి

**టీ.మీడియా,సెప్టెంబర్13,చింతూరు:** పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని చింతూరు డిఎఫ్ ఓ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. గణపతి నవరాత్రుల సందర్భంగా ఆదివారం చింతూరులో శ్రీ భాస్కర విద్యానికేతన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో డిఎఫ్ఓ పాల్గొని ప్రసంగించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వల్ల పర్యావరణానికి చాలా ముప్పు ఉందని మట్టి గణపతి విగ్రహాలనే వినాయక చవితి పండుగకు ప్రతి ఒక్కరు వినియోగించాలని కోరారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ మాట్లాడుతూ మట్టితో తయారుచేసిన గణపతి ప్రతిమలు వల్ల ఎటువంటి నష్టం ఉండదని, విద్యార్థులకు చిన్నప్పటి నుండే పర్యావరణం మీద అవగాహన కల్పించాలని కోరారు. అలాగే ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ పండుగలు శాంతియుతంగా సాంప్రదాయంగా జరుపుకోవాలని అన్నారు. శ్రీ భాస్కర విద్యానికేతన్ కరస్పాండెంట్ చిరసాని వేణుగోపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు తమ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎకడమిక్ కోఆర్డినేటర్ త్రివీణ, ప్రిన్సిపాల్ రాంబాబు, ఉపాధ్యాయులు రమేష్, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ గుప్పిట్లోకి భూములు, ఖనిజ సంపద




### ⏭ జాతీయ మహాసభలను జయప్రదం చెయ్యండి: వై.ప్రకాష్

**టీ మీడియా,సెప్టెంబర్13,సింగరేణి(కారేపల్లి):** ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులు,చట్టాలను నిర్వీర్యం చేస్తూ దేశంలోని భూములు,ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తుల గుప్పిట్లో పెట్టేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ప్రకాష్ విమర్శించారు.ఈ నెల 28,29,30 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించనున్న ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం కారేపల్లి మండలంలోని పేరుపల్లి,జమాళ్లపల్లి గ్రామాల్లో నాయకులు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో వై.ప్రకాష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో దేశ వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడుతోందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచి,వ్యవసాయ రంగంలోని సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.రైతులు,ఆదివాసీలు పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టం–2006,1/70 చట్టం,పీసా చట్టం,2013 భూసేకరణ చట్టంతో పాటు రాజ్యాంగంలోని ఐదు,ఆరు షెడ్యూళ్లకు సంబంధించిన రక్షణలను నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.భూములు,అడవులు,సహజ వనరులు,ఖనిజ సంపదపై కార్పొరేట్ శక్తులకు ఆధిపత్యం కల్పించే విధానాలను కేంద్రం అవలంబిస్తోందని ఆరోపించారు.ఢిల్లీ రైతాంగ ఉద్యమ సమయంలో రైతుల పోరాటానికి తలొగ్గి మూడు వ్యవసాయ చట్టాలను కేంద్రం వెనక్కి తీసుకుందని గుర్తుచేశారు.విద్యుత్ సంస్కరణ బిల్లుపైనా రైతాంగానికి ఇచ్చిన హామీలకు విరుద్ధంగా దొడ్డిదారిన రైతు వ్యతిరేక విధానాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.రైతాంగ సమస్యల పరిష్కారం,భూములు,సహజ వనరుల పరిరక్షణ కోసం జరిగే ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నెల 28న నిర్వహించే 'చలో ఖమ్మం' ప్రదర్శన,బహిరంగ సభకు రైతులు,వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.అలాగే 28,29,30 తేదీల్లో జరిగే ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జాతీయ మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను నాయకులు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి,అలెం గురవయ్య, వెంకన్న, చంద్రయ్య, బాటయ్య,రాంబాబు,పెద్ద చంద్రయ్య, లక్ష్మక్క,జోగమ్మ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాగు బ్రాండెడే - బియ్యమే రేషన్‌వి



### ⏭ పక్కదారి పడుతున్న సన్నబియ్యం

**టి మీడియా, సెప్టెంబర్ 13,హనుమకొండ :** పేదల కోసం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పక్కదారి పడుతున్నాయి. కొందరు అక్రమార్కులు అడ్డదారుల్లో బియ్యాన్ని సేకరించి వాటిని మిల్లుల్లో పాలిష్ చేయించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. కొందరు ఇదే బియ్యాన్ని సీఎంఆర్‌కు తిరిగి అంటగడుతున్నారనే ఆరోపణలొస్తున్నాయి. ఆగస్టు నెలలో రేషన్? షాపుల్లో ఒకేసారి మూడు నెలల సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. దీంతో ఈ బియ్యం భారీ ఎత్తున పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది. ఈ బియ్యాన్ని ప్రముఖ బ్రాండ్ల పేర్లతో కూడిన సంచుల్లో నింపి అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

రూ.2 లక్షల విలువ చేసే బియ్యం స్వాధీనం

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి కమర్షియల్ రైస్ బ్రాండ్ల బస్తాల్లోకి రీప్యాకింగ్ చేసి బ్రాండెడ్ పేరుతో అధిక ధరకు విక్రయిస్తున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. దాదాపు రూ.2 లక్షల విలువ చేసే 56 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. హసన్‌పర్తి మండలంలోని మధుతండా పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన 152 బస్తాల రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వీటి విలువ దాదాపుగా రూ.2.70 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ప్రముఖ బ్రాండ్ల పేరిట విక్రయాలు

కిలో బియ్యాన్ని రూ.10–15కు కొనుగోలు చేసి సింగిల్ పాలిష్ చేస్తున్నారు. ఆపై జైశ్రీరాం వంటి ప్రముఖ బ్రాండ్?ల సంచుల్లో ప్యాకింగ్ చేస్తున్నారు. ఈ బియ్యాన్ని కిలో రూ.60–70 చొప్పున మార్కెట్?లో అమ్ముతున్నారు.

పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్కడ?

రేషన్? బియ్యం అనేక రకాల అక్రమ మార్గాల్లో తరలిపోతున్నప్పటికీ జిల్లా స్థాయి పౌర సరఫరాల శాఖలో పని చేస్తున్న ఎన్?ఫోర్స్?మెంట్? అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రీసైక్లింగ్? చేయడం వంటి వ్యవహారాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాల్సిన అధికారులు వాటిపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలున్నాయి. టాస్క్?ఫోర్స్? పోలీసుల దాడులతో వెలుగు చూస్తున్న అక్రమాల నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ ఎన్?ఫోర్స్?మెంట్? విభాగం పనితీరుపై ఉన్నతాధికారులు సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రేషన్ ద్వారా పంపిణీ

ప్రభుత్వం మిల్లర్ల నుంచి సన్నధాన్యాన్ని (రా రైస్?) తీసుకుని పేద ప్రజలకు రేషన్? కింద పంపిణీ చేస్తోంది. అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారునికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తోంది. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినకుండా పక్కదారి పట్టిస్తున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ సన్నబియ్యం దందాను రైస్? మిల్లర్లు గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్న ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి.

ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని రైస్ మిల్లర్లు ఈ సన్నధాన్యంలో అక్రమాలకు తెరలేపారు. ప్రభుత్వం దగ్గర నాణ్యమైన ధాన్యాన్ని తీసుకుని బియ్యంగా మార్చి ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ కంపెనీలకు, విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. వాటిని అధిక ధరలు వస్తుండటంతో ఆ నగదును సొమ్ము చేసుకుంటున్నారు.

ఫోర్టిఫైడ్ బియ్యం అంటే?

ఫోర్టిఫైడ్ రైస్ అనేవి ప్రత్యేకంగా తయారు చేస్తారు. ముఖ్యంగా పోషకాహార లోపాన్ని భర్తీ చేసేందుకు ఉద్దేశించినవి. వీటిని ప్రత్యేక పద్ధతిలో తయారు చేస్తారు. ముందుగా సాధారణ బియ్యం, నూకలు పిండిగా మారుస్తారు. ఇందులో ఐరన్, పోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 వంటి పోషకాలను ఈ పిండిలో కలుపుతారు. ఆ తర్వాత ఇందులో తగినన్ని నీళ్లు కలిపి ముద్దగా చేస్తారు. అనంతరం యంత్రాల ద్వారా ఈ పిండిని మరలా బియ్యంగా మారుస్తారు. ఇలా తయారు చేసిన బియ్యాన్ని ఫోర్టిఫైడ్ రైస్?గా వర్ణిస్తారు. 100 కేజీల సాధారణ బియ్యంలో ఒక కేజీ ఫోర్టిఫైడ్? రైస్?ను మిక్స్ చేయడంతో అవి తినే వారికి పోషక విలువలు సమృద్ధిగా అందుతాయి.

# అభివృద్ధి పేరుతో చెట్ల నరికివేత



### ⏭ మున్సిపల్ అధికారులపై స్థానికుల నిలదీత

**టి మీడియా, సెప్టెంబర్ 13,రామగుండం :** 'వృక్షో రక్షతి రక్షితః చెట్లను మనం రక్షిస్తే.. అవి మనల్ని రక్షిస్తాయని' అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యావరణ సందర్భంలో ప్రజలకు హితబోధ చేస్తుంటారు.. ఇవన్నీ ఉచిత సలహాలేనా..? ఆ సూచనలు ప్రజలకు తప్ప తమకు కాదన్నట్టుంది రామగుండం నగర పాలక అధికారుల ధోరణి. పారిశ్రామిక ప్రాంతంలో దశాబ్దాలుగా ప్రజలకు నీడనిస్తూ, ప్రాణవాయువు అందించే వృక్షాల నరికివేత చర్యల పట్ల పర్యావరణ ప్రేమికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటికి మొన్న గోదావరిఖని ప్రధాన చౌరస్తా పోచమ్మ ఆలయం వద్ద 70 యేళ్ల నాటి భారీ వృక్షంను నేలమట్టం చేశారు.అలాగే బస్టాండ్ సమీపంలోని చెట్లను అభివృద్ధి పనుల పేరుతో నరికివేశారు. ఈ చర్యలపై స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళనలు చేపట్టారు. ఈ సంఘటన మరువకముందే తాజాగా రెండు రోజుల క్రితం గోదావరిఖని రాజేష్ థియేటర్ వద్ద గల యేళ్ల నాటి భారీ వృక్షాలను నరికివేయడం వివాదాస్పదంగా మారింది. అధికారుల తీరుపై సామాజిక మాధ్యమం వేదికగా విమర్శలు గుప్పిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిన అధికారులే ఇలా చెట్లను నరకడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .సామాన్యులు చెట్లను నరికితే కేసులు, జరిమానాలు విధించే నగర పాలక అధికారులకు ఇవి కనిపించడం లేదా? అని ప్రశ్నిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధి హుంకరిస్తే అధికారులు కళ్లకు గంతలు కట్టుకోవాల్సిందేనా అని విమర్శిస్తున్నారు. ఇప్పటికే చుట్టూ పరిశ్రమల ప్రభావంతో కాలుష్యపు కబంధపు హస్తంలో చిక్కుకున్న రామగుండంలో పర్యావరణంను పెంపొందించాల్సింది పోయి భారీ వృక్షాలను నరుక్కుంటూ పోతే గాలి నాణ్యత, ఉష్ణోగ్రతలు, నీడ, పచ్చదనంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందనీ, వేసవిలో ప్రకృతి ప్రయోజనాలు కోల్పోతామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో ఒకవైపు కూల్చివేతలు జరుగుతుండగా.. మరోవైపు ప్రకృతి విధ్వంసం కు పాల్పడడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెట్ల నరికివేతకు పాల్పడిన బాధ్యులపై పర్యావరణ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఐక్య పోరాటాలే ఏచూరికి అర్పించే నివాళి




### ⏭ న్యూస్ క్లిక్ ఎడిటర్ పూర్కాయస్థ, వక్తలు

**టీ మీడియా, సెప్టెంబర్ 13 ,ఖమ్మం:** ఐక్య పోరాటాలే సీతారాం ఏచూరికి అర్పించే నిజమైన నివాళి అని న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్థ స్పష్టం చేశారు. ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం సీపీఎం నేత సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సెమినార్‌లో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు.వర్తమాన పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నూతన పోరాట వేదికలను మలచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి, ఉమ్మడి లక్ష్యాలను నిర్దేశించుకుని పోరాడటానికి సెల్‌ఫోన్ ఒక శక్తివంతమైన ప్రజా సమాచార సాధనంగా రూపాంతరం చెందిందని ఈ నిరసన ఉద్యమాలు స్పష్టం చేస్తున్నాయి. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ లౌకిక, సమాఖ్య సూత్రాలను కాపాడటమే సీతారాం ఏచూరికి నిజమైన నివాళి అని సీపీఎం సీనియర్ నేత తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికల్లో ఓట్లేసి గెలవడం మాత్రమే కాదని, రాజ్యాంగం నిర్దేశించిన లౌకిక, సమాఖ్య స్ఫూర్తిని కాపాడుకోవడమేనని తెలిపారు. కామ్రేడ్ సుందరయ్య తర్వాత తెలుగు నేలపై అంతటి ప్రజాదరణ పొందిన కమ్యూనిస్ట్ నాయకుడు సీతారాం ఏచూరియేనని కొనియాడారు. తొలుత ఏచూరి, మల్లారెడ్డి చిత్ర పటాలకు పూలు జల్లి నివాళులర్పించారు.ఇంకా ఈ సెమినార్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి విక్రమ్, నాయకులు బి సరళ, పి సోమయ్య, పి వెంకటేశ్వర్లు, బండి రమేష్, భారతి, కళ్యాణం వెంకటేశ్వర్లు, యర్రా శ్రీనివాసురావు , మెరుగు సత్యనారాయణ, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, బండి పద్మ భుక్యా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు

# ఆఫర్ల పేరుతో నిండా ముంచారు

### ⏭ హైదరాబాద్‌లో రూ.25 కోట్ల భారీ స్కామ్..

**టీ మీడియా, సెప్టెంబర్ 13 ,హైదరాబాద్ :** ఇబ్రహీంపట్నం కేంద్రంగా ' క్యూ వి ఎస్ ఇ' పేరుతో నిర్వహించిన ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్ ద్వారా భారీ సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. డాలర్ల రూపంలో అధిక లాభాలు వస్తాయని నమ్మించి అమాయకుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దండుమైలారం, రాయపోల్, పోల్కంపల్లి, నాగన్పల్లి గ్రామాలకు చెందిన వేలాది మంది ఈ మోసానికి బలైనట్లు సమాచారం. దండుమైలారంలోనే సుమారు 800 మంది, రాయపోల్‌లో 400 మందికి పైగా బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది. అధిక రాబడుల ఆశతో కొందరు బంగారం తాకట్టు పెట్టగా, మరికొందరు అప్పులు చేసి మరీ యాప్‌లో భారీగా పెట్టుబడులు పెట్టినట్లు బాధితులు చెబుతున్నారు.ఫ్రెండ్‌షిప్ డే, ఆగస్టు 15 ఆఫర్ల పేరుతో కొత్తగా సభ్యులను చేర్చిన వారికి రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు ప్రోత్సాహకాలు ఇస్తామని ఎర వేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. యాప్‌లో డాలర్ల రూపంలో లాభాలు పెరుగుతున్నట్లు చూపించిన నిర్వాహకులు..




చివరకు డబ్బులు విత్‌డ్రా చేసుకునే అవకాశం లేకుండా చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని నిలదీయగా నిర్వాహకులు బెదిరింపులకు పాల్పడ్డారని కూడా చెబుతున్నారు.రాయపోల్‌కు చెందిన అమరేందర్ రెడ్డి ఫిర్యాదుతో ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ స్కామ్‌లో సుమారు రూ.25 కోట్ల వరకు మోసం జరిగి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. బాధితులు ఒక్కొక్కరుగా పోలీసులను ఆశ్రయిస్తున్నారు. గుర్తుతెలియని ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లను నమ్మి డబ్బులు పెట్టుబడి పెట్టవద్దని పోలీసులు హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వారు వెంటనే 1930 లేదా 112 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫిర్యాదు చేయాలని ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి సూచించారు.

# ఎల్ఈడీ లైట్లు కళ్లను దెబ్బతీస్తున్నాయి



**⏭ ఒత్తిడి అలసట, తలనొప్పి, మైగ్రేన్ సమస్యలు**

**టీ మీడియా, సెప్టెంబర్ 12 ,హైదరాబాద్ బ్యూరో:**
చీకటి పడగానే కొన్ని ఆటో రిక్షాలు, లారీలపై ఉండే ఎల్?ఈడీ లైట్లు మిరుమిట్లు గొలిపే కాంతి కనిపిస్తుంది. ఈ వాహనాలు ముందు, వెనుక రెండు వైపులా ప్రకాశవంతంగా మెరుస్తాయి. వాటి వెనుక ప్రయాణించే వాహనదారులకు ఈ తీవ్రమైన కాంతి వల్ల దృష్టికి ఇబ్బంది కలిగి అనేక సమస్యలు ఎదురవుతాయి. వాస్తవానికి ఇలాంటి లైటింగ్ ప్రదర్శనలు చట్టవిరుద్ధం.

ఎల్?ఈడీ లైట్ల కాంతితో తీవ్ర అసౌకర్యం

అలంకరణ కోసం వాహనాలపై అమర్చిన ఎల్?ఈడీ లైట్ల నుంచి వెలువడే కాంతి ఇతర వాహనదారులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఈ ఎల్?ఈడీ లైట్లు అమర్చిన వాహనం వెనుక ప్రయాణించడానికి ఎవరూ సాహసించకపోవడమే. దాని వల్ల కలిగే అసౌకర్యం ఎంత తీవ్రమైనదో తెలియజేస్తుంది. ఈ లైట్ల వల్ల కంటికి సంబంధించిన అనేక సమస్యలు తలెత్తవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

తాత్కాలికంగా దృష్టిని దెబ్బతీస్తుంది

నీలిరంగు లైట్లు సాధారణంగా అంబులెన్స్లపై, అలాగే పోలీస్ కార్లు, ఫైర్ ట్రక్కుల వంటి అత్యవసర వాహనాలపై కనిపిస్తాయి. అయితే ఇప్పుడు వాటిని హైదరాబాద్? రోడ్లపై తిరిగే ఆటో రిక్షాలు, లారీలు, కార్లపై కూడా అమర్చుతున్నారు. ఈ ఎల్?ఈడీల నుంచి వెలువడే నీలిరంగు కాంతి తాత్కాలికంగా దృష్టిని దెబ్బతీస్తుంది. ఈ సమస్యను బ్లైండింగ్ గ్లేర్? లేదా డిజేబిలిటీ గ్లేర్ అని పిలుస్తారు.

ఈ ఎల్?ఈడీ కాంతి కంటిపై పడినప్పుడు, కనుపాప సంకోచిస్తుంది. దీనివల్ల దృష్టి స్పష్టత అకస్మాత్తుగా తగ్గిపోతుంది. కొన్ని క్షణాల పాటు దృష్టి మసకబారుతుంది. ఇది ప్రధాన రహదారులపై లేదా రద్దీగా ఉండే ట్రాఫిక్లో జరిగితే, ప్రమాదాలకు దారితీయవచ్చు. దృష్టి నరాలపై పడి ఒత్తిడి అలసట, తలనొప్పికి కారణమవుతుంది. మైగ్రేన్ల వంటి సమస్యలను మరింత తీవ్రతరం చేయగలదు.

మెలటోనిన్? ఉత్పత్తిని నిరోధిస్తుంది

నీలి కాంతి దాని నిర్దిష్ట తరంగదైర్ఘ్య లక్షణాల కారణంగా గాలిలో మరింత తీవ్రంగా చెదరుతుంది. ఇది కనుగుడ్డు లోపల కూడా ఇలాంటి ప్రభావాన్నే చూపుతుంది. ముందున్న దృశ్యాన్ని అస్పష్టం చేసి, వస్తువులు మసకగా లేదా మేఘావృతంగా కనిపించేలా చేస్తుంది. నీలి కాంతికి తరచుగా గురికావడం నిద్రకు కారణమయ్యే హార్మోన్ అయిన మెలటోనిన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది. ఇది మానసిక ఒత్తిడి, అలసట, కంటి చికాకుకు దారితీయవచ్చు.

మోటారు వాహనాల చట్టం ఏమి చెబుతుందంటే వాహనాల హెడ్లైట్లు తప్పనిసరిగా తెలుపు లేదా పసుపు రంగులో ఉండాలి,నీలి రంగు లైట్లు లేదా మరే ఇతర రంగు లైట్ల వాడకం నిషేధం,తయారీదారు అమర్చిన లైట్లను నీలి ఎల్?ఈడీలతో లేదా అధిక తీవ్రత గల లైట్లతో మార్చడం చట్టవిరుద్ధం,రంగురంగుల లైటింగ్ ఎఫెక్ట్లను సృష్టించడానికి బంపర్లు లేదా రూఫ్లపై అదనపు ఎల్?ఈడీలను అమర్చడంపై కూడా నిషేధం

మోటారు వాహనాల చట్టం ప్రకారం ఉల్లంఘనలకు జరిమానా.

# సముద్ర గర్భంలో బంగారం, వెండి ఖనిజాలు

**⏭ కనిపెట్టిన చైనా శాస్త్రవేత్తలు**

**టి మీడియా, సెప్టెంబర్ 13,ఢిల్లీ బ్యూరో :**
పసిఫిక్ మహాసముద్రంలో చైనా శాస్త్రవేత్తలు చేపట్టిన ఓ సముద్ర అన్వేషణ అంతర్జాతీయంగా తీవ్ర ఆసక్తి రేకెత్తిస్తోంది. పశ్చిమ పసిఫిక్ సముద్ర గర్భంలో అపారమైన, అత్యంత నాణ్యమైన బంగారం, వెండి ఖనిజ నిక్షేపాలను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఆగస్టు నెలలో 18 రోజుల పాటు చేపట్టిన సముద్ర అన్వేషణలో స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన పరికరాలను ఉపయోగించి ఈ అద్భుతమైన ఖనిజ క్షేత్రాన్ని గుర్తించారు. సాధారణంగా భూమిపై లభించే గనులతో పోలిస్తే, సముద్ర గర్భంలో బయటపడిన ఈ ముడిఖనిజంలో బంగారం, వెండి సాంద్రత చాలా ఎక్కువగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

అటానమస్ అండర్వాటర్ వెహికల్

పశ్చిమ పసిఫిక్ మహాసముద్ర పరివాహక ప్రాంతంలో చైనాకు చెందిన త్సింగ్హువా విశ్వవిద్యాలయానికి చెందిన 'ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ ఇంజనీరింగ్' శాస్త్రవేత్తల బృందం ఈ సుదీర్ఘ అన్వేషణను నిర్వహించింది. పూర్తిగా తమ స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన 'అటానమస్ అండర్వాటర్ వెహికల్', 'డీప్–సీ విజ్యువల్ శాంప్లర్' పరికరాల సాయంతో సముద్రపు అడుగుభాగంలో క్షుణ్ణంగా అన్వేషణ సాగించారు. గతంలో నిర్వహించిన ప్రాథమిక సర్వేల ఆధారంగా సముద్రంలో 700 నుంచి 15 వందల మీటర్ల లోతులో హైడ్రోథర్మల్ వెంట్స్ను గుర్తించారు. ఈ సముద్ర గర్భ వెంట్స్ వద్ద నీటి ఉష్ణోగ్రత 315 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదైంది. ఇక్కడ అత్యంత చురుకైన రసాయనిక, ఉష్ణ ప్రక్రియలు జరుగుతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు.

ఆర్థిక ప్రాధాన్యం కలిగిన ఖనిజాలు



ఈ ఉష్ణ జల రంధ్రాల పరిసరాల్లోనే మూడు భారీ శంఖాకార ఖనిజ నిర్మాణాలు ఏర్పడ్డాయి. నౌకలోని ప్రయోగశాల్లో జరిపిన ప్రాథమిక పరీక్షల్లో ఈ నిక్షేపాల్లో చాల్కోపైరైట్, పైరైట్, స్ఫాలరైట్ వంటి అత్యంత విలువైన ఆర్థిక ప్రాధాన్యం కలిగిన ఖనిజాలు ఉన్నట్లు తేలింది. పార్ట్స్ పర్ మిలియన్ స్థాయిలో చూస్తే బంగారం గరిష్ఠంగా 15.4 పీపీఎమ్ నమోదైంది. అంటే ప్రతి టన్ను ముడి ఖనిజానికి 15.4 గ్రాముల బంగారంతో ఇది సమానం. వెండి విషయానికొస్తే, రికార్డు స్థాయిలో 1,271 గ్రావీ నమోదైంది. అంటే ప్రతి టన్ను ముడి ఖనిజంలో 1,271 గ్రాముల వెండి ఉన్నట్లు శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు. భూమిపై లభించే సాధారణ ఖనిజ నిల్వలతో పోలిస్తే సముద్రం అడుగుభాగంలో లభ్యమైన బంగారం, వెండి సాంద్రత శాతం చాలా ఎక్కువగా ఉంది. దీంతో ఇవి అత్యంత లాభదాయకమైన సముద్ర గర్భ గనులుగా మారనున్నాయి.

అరుదైన జీవరాశులు, జన్యు వనరులు

మరోవైపు, ఈ అన్వేషణలో భాగంగా అత్యంత కఠినమైన సముద్ర గర్భ వాతావరణంలో అరుదైన జీవరాశులు, జన్యు వనరులు ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. పరిశోధన బృందం ఈ హైడ్రోథర్మల్ క్షేత్రంలో రొయ్యలు, పీతలు, షెల్ఫిష్, ఎక్స్ట్రీమోఫైల్స్తో సహా పలు జీవ సమూహాలను ఫొటోలు తీసింది. విపరీతమైన వాతావరణ పరిస్థితుల్లో ప్రాణులు ఏ విధంగా జీవిస్తాయి అనే అంశంపై భవిష్యత్తు శాస్త్రీయ పరిశోధనలకు ఈ ఆవిష్కరణ ఒక కీలక మైలురాయిగా నిలవనుంది. భూమిపై వనరులు క్రమంగా తరిగిపోతున్న వేళ పసిఫిక్ మహా సముద్రంలో లభించిన ఈ అపారమైన బంగారం, వెండి నిక్షేపాలు ప్రపంచ మైనింగ్ రంగానికి కొత్త ద్వారాలు తెరిచాయని చెప్పుకోవచ్చు. సముద్ర గర్భంలో ఉన్న ఈ రికార్డు స్థాయి ఖనిజ సంపదను వెలికితీసే దిశగా చైనా తన తదుపరి అడుగులు వేయనుంది. కొన్ని ఖనిజ నమూనాల్లో భూమిపై ఉన్న నిక్షేపాల కంటే చాలా ఎక్కువ స్థాయిలో బంగారం, వెండి ఉన్నట్లు కూడా శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

# ఏఐ వేగాన్ని తగ్గించాలని హెచ్చరిక

**⏭ తోసిపుచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

**టి మీడియా, సెప్టెంబర్ 13,ఢిల్లీ బ్యూరో :**
కొంత కాలంగా ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ వినియోగం విపరీతంగా పెరుగుతూ వస్తోంది. దాదాపు అన్ని రంగాల్లో దీని వాడకం ఎక్కువైంది. ఈ క్రమంలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజురోజుకూ విపరీతంగా అభివృద్ధి చెందుతోందని టెక్ నిపుణులు, దిగ్గజ సంస్థల సీఈఓలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఏఐ మానవ మేధస్సును దాటి, నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇదే వేగం ఉంటే 12 నెలల్లోపు ఏఐ పూర్తిగా ఇంటర్నెట్నే తన అధీనంలోకి తెచ్చుకునే ప్రమాదం ఉందని అంటున్నారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఏఐ టెక్నాలజీ వేగాన్ని తగ్గించాలని కోరుతున్న నిపుణులను, టెక్ కంపెనీల సీఈఓలను ఆయన ప్రతికూల శక్తులు (నెగెటివ్ ఫోర్సెస్) అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐర్లాండ్ పర్యటనలో మీడియాతో మాట్లాడుతూ 'ఎప్పటికీ జరగని విషయాలను ఊహించుకుంటూ ఏఐ వృద్ధినే అడ్డుకోవాలని చూస్తున్నారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. 'నా దృష్టిలో సమాజంలో కొన్ని ప్రతికూల శక్తులు ఉన్నాయి. తీసుకురాకూడని అంశాలను వారు అనవసరంగా తెరపైకి తీసుకొస్తున్నారు. ఎప్పటికీ సంభవించని ఊహాజనిత ప్రమాదాల గురించి మాట్లాడటం సరికాదు' అని స్పష్టం చేశారు. ఏఐ పురోగతికి సంబంధించి ఎలాంటి ఆంక్షలు విధించే ప్రసక్తే లేదని పరోక్షంగా తేల్చి చెప్పారు.

ఇంటర్నెట్నే ప్రభావితం చేస్తుంది

ట్రంప్ వ్యాఖ్యలకు ముందు ఆంథ్రోపిక్ సీఈఓ డారియో అమోడీ ఏఐ ప్రమాదాలపై కీలక హెచ్చరికలు చేశారు. ఏఐ మోడల్స్ సామర్థ్యాలు చాలా వేగంగా పెరుగుతున్నాయని, అయితే ఇదే సమయంలో ఆ వేగానికి అనుగుణంగా వాటిని నియంత్రించే భద్రతా వ్యవస్థలు మాత్రం అభివృద్ధి చెందట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి 'వి మస్ట్ పేస్ ది ఫ్రంటియర్' పేరుతో రాసిన బ్లాక్ ప్రపంచవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ప్రస్తుతం ఏఐలో రికర్సివ్ సెల్ఫ్ ఇంప్రూవ్మెంట్ అనే ప్రక్రియ ప్రారంభమైందని అమోడీ తెలిపారు. అంటే ఇక్కడ ఏఐ వ్యవస్థలు తమంతట తామే తమ సామర్థ్యాలను మరింత మెరుగుపర్చుకునే దిశగా అభివృద్ధి చెందడం అని అభివర్ణించారు. ఇది ఏమాత్రం నియంత్రణ లేకుండా కొనసాగితే వాటిని అర్థం చేసుకోవడం, నియంత్రించడం మానవులకు కష్టంగా మారొచ్చని ఆయన హెచ్చరించారు.ఇదే ప్రస్తుత వేగం కొనసాగితే గనుక కేవలం 6 నుంచి 12 నెలల్లోనే ఏఐ అనేది ఇంటర్నెట్ను దాదాపు పూర్తిగా ప్రభావితం చేసే స్థాయికి చేరవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఓపెన్ ఏఐ హగ్గింగ్ ఫేస్ ఘటనను ఉదాహరణగా చూపుతూ, స్వతంత్రంగా పనిచేసే ఏఐ ఏజెంట్లు భద్రతా నిబంధనల్ని ఉల్లంఘించి దాడికి దిగాయని గుర్తు చేశారు. ఈ ఘటనలో ఏఐ ఏజెంట్లు తాము చేయాల్సిన పనికి ఏ మాత్రం సంబంధం లేని సైబర్ సెక్యూరిటీ దాడులకు పాల్పడిందని, తమ సామర్థ్యాన్ని పరీక్షించే గ్రేడర్ను హ్యాక్ చేసేందుకు కూడా ప్రయత్నించిందని తెలిపారు. ప్రస్తుతానికి నష్టం తక్కువగానే ఉన్నప్పటికీ, మరింత శక్తిమంతమైన ఏఐ వ్యవస్థల్లో ఇదే తీరుగా ఏఐ ఏజెంట్లు ప్రవర్తిస్తే నష్ట తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు.

'డారియో చెప్పింది నిజమే'

ఇక డారియో అమోడీ ప్రకటనకు ఇతర టెక్ దిగ్గజాల నుంచి పూర్తి మద్దతు లభించింది. ఓపెన్ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్మ్యాన్ డారియో అభిప్రాయంతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. ఏఐ అభివృద్ధి వేగాన్ని నియంత్రించడంపై తమ సంస్థలోనూ చర్చలు జరుగుతున్నాయని, థర్డ్ పార్టీ స్వతంత్ర తనిఖీలకు అంగీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక ప్రపంచంలోనే అత్యంత ధనిక వ్యక్తి ఎలాన్ మస్క్ కూడా దీనిపై స్పందించారు.

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు



**⏭ మహిళా రిజర్వేషన్ బిల్లుపై కసరత్తు..**

**టీ.మీడియా,సెప్టెంబర్13,ఢిల్లీ బ్యూరో:**
మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను ఆమోదించేందుకు ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల నిర్వహణకు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13 తో నిరవధికంగా వాయిదా పడినా మాన్సూన్ సెషన్ను ఇంకా ప్రోరోగ్ చేయలేదు. ఒకవేళ ప్రత్యేక సెషన్ ఏర్పాటు చేస్తే నవరాత్రి సమయంలోనే నిర్వహించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు సూచించాయి. దుర్గాదేవి ఆరాధన, మహిళా సాధికారతకు ప్రతీకగా నవరాత్రిని ఎంచుకోవచ్చని అంటున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లు రెండూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లులో భాగం. లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే లక్ష్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. దీని అమలు డీలిమిటేషన్ ప్రక్రియ, నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపడి ఉంది.

పార్లమెంట్లో ఎన్డీఏ కి పెరుగుతున్న మద్దతు

ఏప్రిల్లో జరిగిన మూడు రోజుల ప్రత్యేక సమావేశంలో ఈ బిల్లు లోక్సభలో రెండు–మూడవ వంతు ప్రత్యేక మెజారిటీ సాధించలేకపోయింది. అప్పట్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు రెండు సభల్లోనూ అవసరమైన సంఖ్య లేదు. ఈ బిల్లు ఆమోదానికి లోక్సభలో 360 మంది, రాజ్యసభలో 164 మంది ఎంపీలు అవసరం. మేలో జరిగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్కు పెద్ద ఎదురుదెబ్బ తగలడంతో బీజేపీ స్థానం బలపడింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కాంగ్రెస్తో విభేదాలు తలెత్తడంతో డీఎంకేకు చెందిన 22 లోక్సభ ఎంపీల మద్దతు పొందే అవకాశాలను కూడా బీజేపీ పరిశీలిస్తోంది. అయితే తమిళనాడులో డీలిమిటేషన్ చాలా సున్నితమైన అంశంగా ఉంది. ఎన్నికల ప్రచారంలోనే డీఎంకే దీన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. కాబట్టి స్టాలిన్ పార్టీ 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు మద్దతు ఇస్తుందా అనేది ఇంకా ప్రశ్నార్థకంగా ఉంది.

మరోవైపు బెంగాల్ ఎన్నికల తర్వాత ఎన్డీఏ బలం పుంజుకుంది. ఎన్సీపీ శరద్ పవార్ వర్గం, శివసేన ఉద్ధవ్ వర్గం, టీఎంసీ రెబల్ వర్గం ఎన్డీఏ కి మద్దతు ఇస్తున్నాయి. రాజ్యసభలో ఆప్ చీలిక వర్గం, టీఎంసీ చీలిక వర్గం ఎన్డీఏకి మద్దతు తెలుపుతున్నాయి. ఈ నేపథ్యంలో అవసరమైన మెజారిటీ తర్వాత ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తుంది. వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో విపక్షాల ఆందోళనతో ఈ బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం కేంద్రం చేయలేదు. అయితే 2027 లో పంజాబ్, గోవా,మణిపూర్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్,హిమాచల్, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు, 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు దక్కేలా చూడాలని ప్రభుత్వం భావిస్తుంది.

# హర్మూజ్ జలసంధిపై కొత్త మార్గాలు



**⏭ ఇరాన్, ఒమన్ కీలక ఒప్పందం**

**టి మీడియా, సెప్టెంబర్ 13,ఢిల్లీ బ్యూరో :**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, ప్రపంచ దేశాల చూపు మరోసారి హర్మూజ్ జలసంధిపై పడింది. ప్రపంచ చమురు, ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన ఆ మార్గంలో ఇరాన్, ఒమన్ కలిసి కీలక నిర్ణయం తీసుకున్నాయి. హర్మూజ్ జలసంధిలో కొత్త ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలను ఏర్పాటు చేసేందుకు ఇరు దేశాలు అంగీకరించినట్లు సమాచారం. ఈ మార్గాలకు సంబంధించిన వివరాలను గల్ఫ్ దేశాలకు కూడా వివరించేందుకు సిద్ధమవుతున్నాయి. చైనా ప్రభుత్వ వార్తా సంస్థ జిన్హువా వెల్లడించిన వివరాల ప్రకారం, కొత్త మార్గాలపై ఇరాన్, ఒమన్ మధ్య చర్చలు జరిగాయి. ఆ చర్చల్లో మార్గాల విషయంలో ఒక అవగాహనకు వచ్చాయి. సోమవారం ఒమన్ రాజధాని మస్కట్లో జరగనున్న ప్రాంతీయ సమావేశంలో గల్ఫ్ దేశాలకు ఈ వివరాలను వెల్లడించనున్నట్లు ఇరాన్ అధికారులు తెలిపారు. ఇరాన్, ఒమన్ మధ్య తాజా అవగాహనకు పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాధాన్యం ఏర్పడింది. హర్మూజ్ జలసంధి ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైన మార్గాల్లో ఒకటి. ఈ ప్రాంతంలో ఎలాంటి అంతరాయం ఏర్పడినా అంతర్జాతీయ వాణిజ్యం, ఇంధన సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. అందుకే హర్మూజ్ జలసంధిలో రాకపోకలు సాఫీగా కొనసాగడం ఇప్పుడు ప్రాంతీయ దేశాలతో పాటు ప్రపంచ దేశాలకు కూడా ముఖ్యమైన అంశంగా మారింది. ఈ నేపథ్యంలో కొత్త ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలపై ఇరాన్, ఒమన్ తీసుకున్న నిర్ణయం ఆసక్తిని రేపుతోంది.

బ్రిక్స్ వేదికగా ఇరాన్ అధ్యక్షుడి కీలక వ్యాఖ్యలు

ఇదే సమయంలో దిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సు వేదికగా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ వేదికగా ఇచ్చిన ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన బ్రిక్స్ లక్ష్యాలను వివరించారు. అమెరికా విధిస్తున్న ఏకపక్ష ఆంక్షలకు ప్రత్యామ్నాయంగా బ్రిక్స్ దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పెజెష్కియాన్ అన్నారు. ఒక దేశం తనకు నచ్చిన దేశంపై ఆంక్షలు విధించే పరిస్థితిని మార్చడమే బ్రిక్స్ ఉద్దేశాల్లో ఒకటని చెప్పారు. ఆంక్షలతో సంబంధం లేకుండా బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం, సహకారం కొనసాగేలా కొత్త మార్గాలను అభివృద్ధి చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఏకపక్ష విధానాలకు వ్యతిరేకంగా సభ్య దేశాలు ఒకరికొకరు మద్దతుగా నిలవాలని అన్నారు.

మరోవైపు పశ్చిమాసియాలో పరిస్థితిపై బ్రిక్స్ దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరిందని భారత విదేశాంగ శాఖ ఆర్థిక సంబంధాల కార్యదర్శి సుధాకర్ దలేలా తెలిపారు. దిల్లీలో బ్రిక్స్ సదస్సు ముగిసిన తర్వాత నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయం వెల్లడించారు. పశ్చిమాసియాలో సమస్యలకు చర్చలు, దౌత్య మార్గాలే పరిష్కారమని బ్రిక్స్ దేశాలు భావిస్తున్నాయని చెప్పారు. భిన్నమైన అభివృద్ధి నమూనాలు, ఆర్థిక వ్యవస్థలు ఉన్న దేశాలు బ్రిక్స్లో సభ్యులుగా ఉన్నందు, ప్రతి దేశం తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా చెప్పేందుకు భారత్ వేదిక కల్పించిందని తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏకాభిప్రాయానికి వచ్చినట్లు దలేలా చెప్పారు. శాశ్వత శాంతి, భద్రత, స్థిరత్వం కోసం చర్చలు, దౌత్యమే ప్రధాన మార్గాలని స్పష్టం చేశారు.

18వ బ్రిక్స్ సదస్సులో దిల్లీ డిక్లరేషన్ 2026ను సభ్య దేశాల నేతలు ఏకగ్రీవంగా ఆమోదించారు. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై ఇందులో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితిని మరింత దిగజార్చే చర్యలకు దూరంగా ఉండాలని, గరిష్ఠ సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు. అలాగే పౌరులు, పౌర మౌలిక వసతులను రక్షించాలని బ్రిక్స్ దేశాలు స్పష్టం చేశాయి. దేశాల సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని కోరాయి. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ప్రపంచ వాణిజ్యం, సరఫరా వ్యవస్థలు, ఇంధన రవాణా సజావుగా కొనసాగాలని పేర్కొన్నాయి. ప్రశాంతమైన అణు కేంద్రాలపై దాడుల విషయంలోనూ బ్రిక్స్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పర్యవేక్షణలో ఉన్న అణు సౌకర్యాల భద్రతకు ఎలాంటి పరిస్థితుల్లోనూ విఘాతం కలగకూడదని స్పష్టం చేసింది.